



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 18, జూన్ 2024


# ఈ లీడర్.. కష్టజీవి...

- కాసులకు అమ్ముడుపోని నికార్సైన కాంగ్రెస్ నేత..
- కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం రామనాథం సొంతం..
- ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన కాంగ్రెస్ జెండాను వీడనని పంతం
- 75 సంవత్సరాల వయసులో కూడా ఇటుకలు మొసుకుంటున్న కష్టజీవి

2 లో..



**పినపాక, సూర్య(మేజర్‌న్యూస్)** - నేటి సమకాలీన కమర్షియల్ రాజకీయాలలో వార్డు మెంబర్ సైతం పదవి అనే పెత్తనంతో నానా హంగామా చేస్తున్న రోజులివి...సందు దొరికితే చాలు సర్కారు సొమ్ము సొంతం నాకి చల్లగా జారుకుని నీచపు రాజకీయాలుతో రచ్చకెక్కి రొచ్చు పూసుకుంటున్న నాయకులు ఈ ఈ కరెన్సీ కట్టల యుగంలో ప్రతి గల్లీకొక్కడు దర్శనం ఇస్తున్న సిల్లీ నాయకులందరో ఉన్నారు. ఊళ్లో సర్పంచ్ పదవి దక్కితే చాలు నెల తిరగకముందే ఓ పెద్ద బైకో లేక కారో ఇంటి ముందు ఉండాల్సిందే. అది వాళ్ళ పదవి స్టేటస్ సింబల్. ఇక మండల స్థాయిలో చక్రం తిప్పే నాయకుల పోకడకైతే అంతే లేదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే,ఆ ప్రభుత్వం పంచన చేరడం, అప్పుడు పదవిలో ఉన్న అమాత్యుల చుట్టూ భజనలు చేస్తూ కాసుల కోసంమంచాలు వేసి కాంట్రాక్టులు దక్కించుకొని కమర్షియల్ గా ఎదిగిన క్యారెక్టర్, క్యాడర్ లేని కచరా నాయకులు లెక్కకు మిక్కిలిగానే ఉన్నారు.



## దమ్మపేట లో ఘనంగా బక్రీద్ వేడుకలు

ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు..



2 లో..



## మూక మామిడి ప్రాజెక్టును సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్

2 లో..



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే... ఇచ్చేదీ కాంగ్రెస్సే

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం,సూర్య(మేజర్ న్యూస్)-**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందనీ, రాబోవు రోజుల్లోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. దశాబ్దకాలంగా పెండిరగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సీఎంను కలిసి పలు సమస్యలపై వినతపత్రం సమర్పించారు.



2 లో..

# ఈ లీడర్.. కష్టజీవి...





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలన మొదలుకొని నేటి తెలంగాణ రాష్ట్ర రాజకీయాల వరకు ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని, మరెన్నో ఆర్థిక ఆటుపోట్లని దీటుగా ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని 1974 నుండి నేటి వరకు కూడా కాంగ్రెస్ జెండానే తన ఏజెండాగా, తను ఎన్ని కష్టాల్లో ఉన్నా... కార్యకర్తల శ్రేయస్సే తనకి మొదటి ప్రాధాన్యతగా ముందుకు సాగుతూ... కార్యకర్తలే తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ... నిత్యం ప్రజలతో మమేకమై అన్ని వేళల కాంగ్రెస్ పార్టీ కి పటిష్టమైన పునాదులు వేసి 75 ఏళ్ల వయసులో నూతన ఉత్తేజంతో నేటికి ఉరకలెక్కించే ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ ప్రజల ఆదరాభిమానాలు చురగొన్న నికార్సైన కాంగ్రెస్ లీడర్ గొడిశాల రామనాథం పై సూర్య ప్రత్యేక కథనం...

**-రాజకీయ ప్రస్థానం...**

పినపాక గడ్డను కాంగ్రెస్ అడ్డాగ మార్చిన ఈ గౌడ బిడ్డ కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా 1974 నుండి క్రియాశీలకంగా వ్యవహరించారు. గొడిశాల రామనాథం అప్పటి బూర్గంపాడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా 1979 నుండి 1984 వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషమైన కృషి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాదెండ్ల భాస్కర్ రెడ్డి పరిపాలనలో పినపాక మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా 1989 నుండి 1994 వరకు గ్రామ గ్రామానికి కాంగ్రెస్ జెండాను తీసుకువెళ్లారు. పినపాక మండలం బీసీ సెల్ అధ్యక్షుడిగా 2004లో బాధ్యతలు చేపట్టి 2009 వరకు బీసీ సామాజిక వర్గాన్ని తన వ్యూహాలతో కాంగ్రెస్ పార్టీకి మరింత దగ్గర చేశారు. పోదెం వీరయ్య భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా 2018 లో ఎన్నికైన తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పోదెం వీరయ్య ఆధ్వర్యంలో 2018లో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గొడిశాల రామనాథం నియమితులయ్యారు. పినపాక మండల అధ్యక్షుడిగా గొడిశాల రామనాథ నియామకం అయిన తర్వాత అనేక ఆటుపోట్లతో కుస్తీలు పడుతూ ప్రత్యర్థి పార్టీ నేతల కుయుక్తులను చెండాడుతూ, ఆర్థికంగా చెమటోడుస్తూ కూడా కష్టకాలంలో కాంగ్రెస్ జెండాను వదలలేదు. 2018 నుండి 2023 వరకు పినపాక నియోజకవర్గం రాజకీయాలలో అనేక కాంట్రవర్సీలకు కారు పార్టీ నేతలు కాలు దువ్విన... అదరక బెదరక చిరునవ్వుతోనే అనేక సమస్యలను స్వాగతిస్తూ పినపాక మండల వ్యాప్తంగా 2020 నుండి 2021 సంవత్సరాల మధ్య కాలంలో 1500 పైగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు పూర్తి చేసిన ఘనత 75 సంవత్సరాల వయసున్న రాజకీయ కురువృద్ధుడు గొడిశాల రామనాథం కి పార్టీ పట్ల ఉన్న అంకితభావం తెలుస్తోంది. అలాగే ఎన్రోల్మెంట్ ద్వారా 4500 సభ్యత్వాలు స్వహతగా చేయించగలిగారు. నాటి అధికార పార్టీ కారు పెద్దలు (గద్దలు) మాటలతో పొడుస్తున్నా... కరెన్సీ కట్టలు ఆశ చూపిన అటువైపు కన్నెత్తి కూడా చూడని నిఖార్సైన కాంగ్రెసోడి కష్టానికి తగ్గ ఫలితం నేటికీ దక్కలేదన్నది పినపాక మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. 2023 ఎన్నికలలో కాకలు తీరిన కారు పార్టీ నేతలు, కోటలు దాటిన మాటలతో పినపాక మండలంలో కోట్లు కుమ్మరించినా హస్తం దెబ్బకి దిమ్మతిరిగిన నేతలకు పినపాక గడ్డ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే అని మరోసారి గొడిశాల రామనాథం మరోసారి రుజువు చేశారు.

**-నిత్య శ్రమజీవి....**

75 సంవత్సరాల వయసులో కూడా అనుక్షణం పార్టీ కోసం కఠోరంగా శ్రమిస్తూ ఉన్నాడు.

తనకంటే చాలా తక్కువ వ్యవధిలో రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతూ అక్రమంగా ప్రజాధనం దోచుకుని బహులాంతస్తుల భవనాలు, భూములు వంటి అనేక స్థిరాచరాసులను పినపాక మండల వ్యాప్తంగా చాలామంది రాజకీయ నాయకులు ప్రజాధనాన్ని పందికొక్కుల మెక్కి నేడు చాలా రిచ్ గా బతుకుతున్నారు. రాజకీయంగా ఏనాడు ఎవరి దగ్గర చేయి చాచని రామనాథం మాత్రం నేటికీ తన ఇంటిని పూర్తిస్థాయిలో కట్టుకోలేకపోయాడు. 2018 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి కారెక్కిన నేత ఎన్నో ఆర్థిక ప్రలోభాలకు గురిచేసినతన ఆత్మాభిమానాన్ని చంపుకోలేక, ఆ ప్రలోభాలకి లొంగక కాంగ్రెస్ పార్టీ జెండాను అంటిపెట్టుకొని ఉన్నాడు. పూటకో జండా మార్చే ఫుట్ పాత్ నాయకులు భ్రష్టు పట్టించిన నేటి రాజకీయాలకు అతీతంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న ఈయన జీవన విధానం పలువురుకి ఆదర్శం. ఇంటి నిర్మాణ పనులలో తనే సొంతంగా చిన్న చిన్న పనులు చేసుకుంటున్నాడు. ఆర్థికంగా కోట్ల రూపాయలకు కూడా పెట్టుకోకున్నా మండల వ్యాప్తంగా ఆప్తులైన వేల మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానం మూటగట్టుకున్నాడు.

**-ప్రజా సేవకు కేరాఫ్ అడ్రస్ గొడిశాల**

**ఏదైనా సరే తన చెవిన పడిందంటే క్షణాల్లో అక్కడ వాలాల్సిందే...**

వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు పురావాస చర్యలు కల్పించడం మొదలుకొని,

కరోనా వైరస్ విస్తృతంగా ప్రబలిన సమయంలో అన్నీ తానై మండల వ్యాప్తంగా అనేకమందికి బియ్యం, నిత్యవసరాలు, శానిటేషన్ కు సంబంధించిన సామాగ్రి క్షణాల్లో చేరవేసేవారు. ఈ వయసులో నీకెందుకు బాబాయ్ అని ఎవరైనా ప్రశ్నిస్తే... ప్రజల కోసం మనం ఏదైనా ఒకటి చేయాలి, ప్రజాసేవకు మించింది ఏదీ లేదు అని చిరునవ్వుతో సమాధానం చెప్పేవారు. కరోనా బాధిత కుటుంబాలకు నేనున్నాను అనే భరోసా కల్పించి వారి కుటుంబాలలో మనోధైర్యం నింపారు. పోదెం వీరయ్య అడుగుజాడలలో ప్రస్తుతం ప్రజా సమస్యలపై మరింత దృష్టి సారించారు. ఎన్ని కష్టాలు ఎదురైన... నాటి ప్రత్యర్థి పార్టీ విప్పు డబ్బుల కుప్పల ఆశలు చూపిన కాంగ్రెస్ పార్టీ జెండా నే నమ్ముకుని ముందుకు సాగుతున్న గొడిశాల రామనాథం సేవలు పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టి సారించి కాంగ్రెస్ పార్టీలో సమ్మునిచ్చిత స్థానం కల్పిస్తే మరింత గౌరవప్రదంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే... ఇచ్చేదీ కాంగ్రెస్సే

జర్నలిస్టుల సమస్యల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రభుత్వం ప్రజాపాలన అని రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమంలో ముందడుగు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంతో పాటు పలు జిల్లాల్లో గత ప్రభుత్వం కేవలం మాటలు చెప్పి జర్నలిస్టులను మోసం చేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. మాది మాటల ప్రభుత్వం కాదనీ, జర్నలిస్టులకు అండగా నిలుస్తామన్నారు.

**-డిమాండ్లపై వినతి పత్రం అందజేత..**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను అనేక సంవత్సరాల నుండి చేసిన పోరాటాల ఫలితంగా గత ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా జర్నలిస్టులకి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు ఇప్పటం జరిగిందని వినతిపత్రం పేర్కొన్నారు. ఈ మేరకు 2023న మే 26 న జి.ఓ నెం. 147 ప్రకారం 23 ఏకరాల రెండు కుంటల భూమి జర్నలిస్టులకు కేటాయిస్తూ జి.ఓ జారీ చేశారు. ఇందులో 8 ఎకరాల రెండు కుంటల భూమికి అధిక రేట్లు ఉన్నందున ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలి. జర్నలిస్టులందరికి 23 ఏకరాల ఇండ్ల స్థలాలుగా ఎకరాల భూమి ఇండ్ల స్థలాలుగా పంపిణి చేయాలి. 14 ఏకరాలు మాత్రమే కేటాయిస్తాము. మిగిలిన భూమిని తరువాత ఇస్తాం అని జర్నలిస్టులను మోసగించే పనిని అధికారులు చేస్తున్నారు. ఈ విధానాన్ని విరమించు కోవాలని అధికారులని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2024 వరకు ఉన్న అర్హులు అయిన జర్నలిస్టులు, అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలాని కోరారు. అక్రిడిటేషన్ గడువు ఈ నెల చివరితో ముగుస్తున్నందున, కార్డులను రెన్యువల్ చేయాలని కోరారు. లేదా కోత్త కార్డులు ఇవ్వాలి. జర్నలిస్టుల బస్ పాసులను రెన్యూవల్ చేయాలని, హెల్త్ కార్డులను పునరిద్దరించాలనీ, రైల్వే పాసులు పునరుద్దరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డు ఉన్న ప్రతీ జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్లో 1/3 రాయితిని వర్తివంచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, డిప్యూటీ సెక్రెటరీ మందటి వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, టెంజూ పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీఎస్ చక్రవర్తి, వెంకటకృష్ణ, తోట గణేష్, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు.

## మూక మామిడి ప్రాజెక్టును సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్



ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్) - మండలపరిధిలోని మూక మామిడి ప్రాజెక్టునుబిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించడం జరిగింది. ఈ ప్రాజెక్టు సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం నిర్మించడం జరిగింది. కానీ గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు బాగోగులు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని మూకమామిడి గ్రామస్తులు బిజెపి కార్యకర్తలు బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి రంగా కిరణ్ దృష్టికి తీసుకెళ్లగా అయన ప్రాజెక్టును సందర్శించి పూర్తిగా పరిశీలించడం జరిగింది. అనంతరం రంగా కిరణ్ మాట్లాడుతూ సుమారు 45 సంవత్సరాల క్రితం 160 మిలియన్ క్యూబిక్ ఫీట్ సామర్థ్యంతో అప్పటి ప్రభుత్వంఈ మూక మామిడి ప్రాజెక్టు నిర్మించిందని ఈ ప్రాజెక్టు కింద సుమారు పది గిరిజన గ్రామాలకు వ్యవసాయ అవసరాలు తీరతాయన్నారు. ఈ ప్రాజెక్టు సుమారు 378 ఎకరాల్లో విస్తరించి ఉందని, ఈ ప్రాజెక్టు వర్షాదారిత ప్రాజెక్ట్ అని మూకమామిడి ప్రాజెక్టు పూర్తిగా నిండితే అలుగుద్వారా సుమారు 15,570 క్యూసెక్కుల నీరు వెళుతుందని ఈ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ద్వారా గిరిజన ప్రాంతాలైన 10 గ్రామాలకు నీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 3260 ఎకరాల సాగు జరుగుతుందని దానిలో 13 నుంచి 1400 ఎకరాలు వరి సాగు, మిగిలిన సుమారు 1800 ఎకరాలు పల్లి బొబ్బర పంటలు పండుతాయన్నారు. ఈ ప్రాజెక్టు బాగోవుల కోసం గత ప్రభుత్వం 2019 వ సంవత్సరంలో సుమారు రూ 9 కోట్లను మంజూరు చేసిందని దానిలోరూ 6 కోట్లు పనులు పూర్తయ్యాయన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువకు నీరు పోయే మార్గం దగ్గర గేట్లకు సంబంధించిన మిషనరీస్ మొత్తం శిధిలావస్థలో ఉన్నాయని అందువలన ప్రాజెక్టులోని నీరు మొత్తం అవసరం ఉన్న లేకున్నా ఈ రెండు కాలువల ద్వారా నీరు ఎప్పుడు బయటకు పోతుందని తద్వారా రైతులకు అవసరం ఉన్నప్పుడు నీరు ఉండటం లేదన్నారు. ప్రాజెక్టు కట్టినప్పటి నుండి పైనున్న వాగుల ద్వారా నీరుతో పాటు ప్రాజెక్టులోకి మట్టి కూడా భారీ ఎత్తున చేరుకుంటుందని అన్నారు. ప్రాజెక్టులో సుమారు రెండున్నర లక్షల క్యూబిక్ మీటర్లు పూడిక తీయాల్సిన అవసరం ఉందన్నారు. మూకమామిడి ప్రాజెక్టు ఒక పెద్ద చెరువు లాగా ఉంటుంది కాబట్టి ఇరిగేషన్ శాఖ వారు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులో కనీసం రెండు లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగిస్తే ప్రాజెక్టు ఎప్పుడు నిండుగా ఉంటుందని తద్వారా ప్రాజెక్టు దిగువన ఉన్న సుమారు 10 గిరిజన గ్రామాలలో వ్యవసాయ అవసరాలు తీరుతాయన్నారు. అదేవిధంగా ప్రాజెక్టులో కట్టిన వంతెన పిల్లర్స్ సేఫ్టీ పైపులు మొత్తం కూడా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని భవిష్యత్తులో ఇవి కూలిపోయే ప్రమాదం ఉందని కనుక తక్షణమే ప్రభుత్వం స్పందించి సంబంధిత ప్రభుత్వ అధికారులతో నివేదికలు తెప్పించుకొని ప్రాజెక్టుకు అవసరం ఉన్న అన్ని పనులు చేయవలసిందిగా బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు మొత్తం కూడా అడవిలో ఉండడంతో పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టు లాగా పర్యాటక ప్రాంతం చేస్తే బాగుంటుందని గతంలో కూడా స్థానిక అధికారులు సుమారు రూ 20 కోట్లతో కూడిన ప్రతిపాదనలు గత ప్రభుత్వాలకు నివేదించడం జరిగిందని అయినా సరే గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం ఆలోచన చేయడం లేదన్నారు. ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలంటే తక్షణమే ప్రభుత్వం రూ 50 కోట్లను మంజూరు చేసి ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతున్నామన్నారు. ఇరిగేషన్ , పర్యాటక శాఖ వారికి బిజెపి పార్టీ తరఫున ఈ సమస్యను వారి దృష్టికి తీసుకుపోయి ప్రాజెక్టు కు సంబంధించిన మర మత్తుల కోసం సంబంధిత జిల్లా, రాష్ట్ర అధికారులకు, సంబంధిత మంత్రులకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నామని తెలిపారు. భవిష్యత్తులో మూక మామిడి కి సంబంధించిన అభివృద్ధి పర్యాటక పనులను పాలకులు పూనుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను కలుపుకొని భారీ ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జంశ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కేశగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, సుజాతనగర్ మండల అధ్యక్షులు భూక్య రాజేష్, పాల్వంచ మండల అధ్యక్షులు పోలోజు క్రాంతి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కటికల రంజిత్, ములకలపల్లి మండల ప్రధాన కార్యదర్శిలు గుగులోత్ శంకర్, శనగపాటి సీతారాములు, పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, నరేందర్, కమురుద్దీన్, తోట వెంకటేశ్వర్లు, పొన్నూరు భాను తేజ, పూణెం నవీన్, వట్టెం వంశీ, అనంతుల విజయ్, రింగు పవన్, జరుపుల శివ, ఎర్రం శెట్టి శివ, జాటోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట లో ఘనంగా బక్రీద్ వేడుకలు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - త్యాగానికి ప్రతీక అయినటువంటి ఈద్-ఉల్ జుహ (బక్రీద్ ) వేడుకలు మండల కేంద్రంలో ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీద్ ఇమామ్ మహమ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం ఆయన దాసుడైన ఇబ్రహీం సల్లల్లాహు సల్లం ఆయన సొంత కొడుకును బలి ఇవ్వడానికి పూనుకున్న త్యాగం గురించి ముస్లిం సోదరులకు తెలిపారు. ఈ క్రమంలోనే ముస్లిం సోదరులందరూ సోదర భావం కలిగి, ఏకతాటిపై నిలిచి అల్లాహ్ తెలిపిన బాటలో నడవాలని కోరారు. అనంతరం ఈద్ ఉల్ జుహా ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ క్రమంలోనే ముస్లిం సోదరులు ఒకరినొకర అలింగనం చేసుకొని వారి సోదర భావాన్ని తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ దస్తగీర్, సెక్రటరీ షేక్ మొహమ్మద్ అబ్దుల్ గౌస్, కోఆప్షన్ సభ్యులు షేక్ బుడే, షేక్ షబ్బీర్ అహ్మద్ (హాజీ ) ఎండి వలీపాషా, షేక్ ఖుట్టో, షేక్ గోరే, మొహమ్మద్ రహీం, షేక్ రెహమాన్, సయ్యద్ రహీం, షేక్ మస్తాన్, షేక్ ఖాసిం, షేక్ నాసర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ దేవాలయానికి రాతి గడప ఏర్పాటు..





**-ప్రత్యేక పూజలు చేసిన మహిళా భక్తులు..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో గ్రామ దేవతగా వెలుగొందుతున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం రాతి గడపను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మహిళా భక్తులు రాతి గడపకు ప్రత్యేక పూజలు చేసి ఆలయానికి అమర్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శివాలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత శ్రీ మారగని శ్రీనివాసరావు తన సొంత వ్యయంతో సుమారు రూ 15 లక్షలతో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నూతన నిర్మాణం చేపట్టారని, ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అందులో భాగంగా తమిళనాడు రాష్ట్రం తిరుచి నుంచి రాతి గడపను తెప్పించి ఆలయానికి అమర్చారని తెలిపారు. ఆలయాన్ని చూడడానికి ఎంతో అద్భుతంగా నిర్మిస్తున్నారని, అందమైన గోపురం, తెలుగు సాంస్కృతి సాంప్రదాయ, ఆధ్యాత్మికత రూపొందించేలా ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తి అవ్వగానే అంగరంగ వైభవంగా అమ్మవారి ప్రతిష్ట, జీవ ధ్వజస్తంభం ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో అన్నదానం



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఉప దేవాలయం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గోత్రనామార్చనలు, ధూపసేవా, నాగ హారతి, ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని అన్నపురెడ్డిపల్లి పంచాయతీ మాజీ ఉప సర్పంచ్, శ్రీ సాయి నాగేంద్ర ఎరువుల షాపు యజమాని జంగాల శ్రీనివాసరావు, వరలక్ష్మి, అల్లుడు, కుమార్తె గర్రెపల్లి ఉమన్, అనూష దంపతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది సెల్ నెం 9959108107 ను సంప్రదించాలని తెలిపారు.

# నిరుపేదలను ప్రభుత్వం ఆదుకోవాలి

### -దళిత ప్రజా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు...

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) - నిరుపేదలను ప్రభుత్వ%శీ% ఆదుకోవాలని, ప్రతి పేద కుటుంబానికి భూమి, విద్య, వైద్యం ఉద్యోగం కల్పించాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు అన్నారు.సోమవారం భద్రాచలం పట్టణం ఏఎంసి కాలనీ నందు జరిగిన దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశమునకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న నిరుపేదలు నిరుపేదలగానే ఉన్నారని, ప్రభుత్వ భూమి ఎంత ఉన్న పేదలకు సెంటు భూమి కూడ ప్రభుత్వాలు ఇవ్వడం లేదని నిరుపేదలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు... ప్రభుత్వ భూమి లీజుల పేరు మీద పేదలకు పంచకుండ పేదలను పట్టించుకోవడంలేదని అన్నారు. పేద విద్యార్థులకు విద్యలో సరైనటువంటి సదుపాయాలు కల్పించకపోవడం, విద్యను కార్పొరేట్ ,ప్రైవేట్ వ్యవస్థలకు అప్పుజెప్పి చదువుకునే పేదవాడికి అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం విద్యను కొనుక్కునే వస్తువుగా మార్చి పేదలను విద్యకు దూరం చేసే ప్రయత్నం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధిక జనాభా కలిగిన పేదలకు విద్య ఉద్యోగ భూమి సదుపాయం కలుగుతుందని కొండంత ఆశతో ఎదురుచూస్తున్నా నిరుపేదల ను ప్రభుత్వం ఆదుకోవాలని, పేదలకు భూమి విద్య, వైద్యం ఉద్యోగ అవకాశాలు ప్రతి ఒక్కరి వద్దకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పేదలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజా సంఘం ఆధ్వర్యంలో దశల వారిగా పోరాటాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో దశంబాబు, యేసు శాంతి రాజు, దుర్గారావు ,రామకృష్ణ, మురికి శీను, దేగల రాజు, వంశి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముల ప్రసాద్ ను పరామర్శించిన అత్తులూరి వెంకట రామారావు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని మల్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరాముల ప్రసాద్ ను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, అత్తులూరి వెంకట రామారావు సోమవారం పరామర్శించారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరాముల ప్రసాద్ ను ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కంటి సమస్య పూర్తిగా తగ్గేవరకు ఇంటి వద్ద ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో పసుమర్తి చిన్నబాబు, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది నిమ్మల సోమిరెడ్డికి బార్ ఘన నివాళి

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - కొత్తగూడెం కోర్టుల్లో గత 30 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ నిన్న మృతి చెందిన నిమ్మల సోమిరెడ్డి భౌతిక కాయానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష రాజకీయాల్లో పని చేసిన సోమిరెడ్డి, క్రియాశీలక పాత్ర పోషించారని ఆ తరువాత న్యాయవాదిగా స్థిర పడ్డారని ఆయన అన్నారు. న్యాయవాదిగా ఉన్న సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఆ నాటి శాసన సభ్యులు రాంరెడ్డి వెంకటరెడ్డికి ముఖ్య అనుచరునిగా ఉన్నారని ఆయన గుర్తుచేశారు. అనుభవం ఉన్న ఒక సీనియర్ న్యాయవాదిని కోల్పోవటం తీరనిలోటన్నారు. కొత్తగూడెం బార్ సోమిరెడ్డి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వర కార్యదర్శి ఎంఎస్ఆర్.రవిచంద్ర, వివి.సుధాకర్, రావు గాజుల రామ్మూర్తి, వి.పురుషోత్తమరావు, వై.బాబురావు ఎస్.వి.రామారావు, సంగు ఉపేంద్ర, ఎస్.రమణారెడ్డి, డి.రమేష్, ఎల్.వి.దుర్గారావు, సంకు, బాపన అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు తమ బ్యాంక్ అకౌంట్ లను కార్పొరేట్ శాలరీ ఎకౌంటుగా మార్చుకోవాలి

### - జీ ఎం జాన్ ఆనంద్

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి ఉద్యోగులు తమ బ్యాంకు ఖాతాను శాలరీ ఎకౌంట్ గా మార్చుకోవాలని తద్వారా కోటి పదిహేను లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని జాన్ ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ స్కీం అమలు కావాలంటే తమ సాలరీ ఎకౌంటును కార్పొరేట్ సాలరీ అకౌంట్ గా మార్చుకోవాలని అలా మార్చుకున్న ప్రతి ఉద్యోగి బ్యాంకు ద్వారా అమలులో ఉన్న ప్రమాద బీమా వర్తిస్తుందని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పథకం ప్రకారం కోటి రూపాయలు ప్రమాద బీమా వస్తుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పథకం ప్రకారం కోటి పదిహేను లక్షల వరకు ప్రమాద బీమా వస్తుందని, ఇతర బ్యాంకు ఎకౌంట్లు కలిగిన వారికి వారి బ్యాంక్ ప్రమాద బీమా పథకాల ప్రకారం వర్తిస్తాయన్నారు. ఎవరైతే తమ అకౌంట్లను కార్పొరేట్ శాలరీ ఎకౌంటు గా మార్చుకొని వారికి మాత్రం ఎటువంటి ప్రమాద బీమా పథకాలు వర్తించవన్నారు. ప్రతి ఉద్యోగి తమ బ్యాంకు ఎకౌంటు కార్పొరేట్ శాలరీ ఎకౌంటుగా మార్చుకోవడం, తమకుటుంబ సభ్యుల సంక్షేమం దృష్ట్యా ఒక బాధ్యతగా భావించాలని, తమ జీతం పొందుతున్న బ్యాంకుకు వెళ్లి తమ ఎకౌంటు కార్పొరేట్ శాలరీ ఎకౌంటు గా మార్చమని ఒక దరఖాస్తు ఇస్తే సరిపోతుందని బ్యాంకు వారు తక్షణమే మారుస్తారని, కార్పొరేట్ సాలరీ ఎకౌంటుగా మార్చుకోవడం వలన మరి కొన్ని సౌకర్యాలు, రాయితీలు కూడా ఉన్నాయన్నారు. ఉద్యోగులకు కార్పొరేట్ శాలరీ ఎకౌంటు సౌకర్యాలు, రాయితీలు పై మరిన్ని వివరాలకు సంబందిత గని, విభాగ వెల్ఫేర్ కార్యాలయం లో, ఏరియాలోని ఎటిబి సెల్ వారిని సంప్రదించి సహాయం పొందవచ్చని తెలియజేశారు.



# త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్

**- ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే కుట్రలను సమిష్టిగా ఎదుర్కొందాం**
**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**
**-బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని**







కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)- త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణ పరిధిలోని బొడగుట్ట, రుద్రంపూర్ ఈద్గా, మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారాత్యమ లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని, 3.0 మోడీ ప్రభుత్వంతో మరింత ప్రమాదం ఏర్పడబోతున్న పరిస్థితిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ నాయకులు, పెద్దలు నయిమ్ ఖురేషి, ఫారూఖ్ యజ్దాని, అమీర్, అన్వర్, సాదికుల్లా హుస్సేన్, ఖలీల్, ఖమర్, ఇబ్రహీం, అయూబ్, ఇక్బల్, అబ్దుల్ రబ్, గౌస్, షమీఉల్లా, బషీర్, ఆబిద్, యాసిన్, ఇస్మాయిల్, సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎండి. యూసుఫ్, జహీర్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి - కొక్కు సారంగపాణి



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- గ్రామపంచాయతీ కార్మికులకు 3నుండి 5 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ పనులు నిర్వహిస్తు ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా నేటి పాలక ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జటంగి వెంకన్నఅధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, జిల్లా కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు సరికొండ నాగేశ్వరరావు, బిచ్చు, చాపల యశోద, రామిశెట్టి నరసింహారావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## భక్తికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ - సిఐ అశోక్ రెడ్డి





అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- బక్రీద్ పర్వదినం సంధర్భంగా అశ్వాపురం మండలంలోని అమ్మగారు పల్లి, మంచి కంటి నగర్ దగ్గర ఉన్న మజీద్ లలో సోమవారం ముస్లిం సోదరులకు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తికి, త్యాగానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తున్న బక్రీద్ పండుగ అని జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్..

**-ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలో బక్రీద్ పర్వదిన వేడుకలు సోమవారం ముస్లిం మైనార్టీల పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట, బూరుగూడెం, మహబూబ్నగర్, కట్టుగూడెం తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఈద్ గల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. బక్రీద్ పండగ ప్రాముఖ్యతను, దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండగ జరుపుకోవాలని మత పెద్దలు బోధించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు ,నాయకులు బక్రీద్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మత పెద్దలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రిని కలిసిన మండల అధ్యక్షులు..

**-మండల అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రం అందజేత**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లును సోమవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి సహకరించాలని, నూతన మండలమైన అన్నపురెడ్డిపల్లిలో పర్మినెంట్ ప్రభుత్వ కార్యాలయాలు లేక ఉద్యోగులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, శరవేగంగా నూతన భవనాల నిర్మాణాలు చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొని ఉప ముఖ్యమంత్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగ గుణానికి వీరత్వానికి స్ఫూర్తినిచ్చిన పండుగ బక్రీద్ పండుగ

**-దిండిగల రాజేందర్**



ఇల్లందు టౌన్,సూర్య(మేజర్‌న్యూస్)- త్యాగ గుణానికి, వీరత్వానికి స్ఫూర్తి నిచ్చిన పండగ బక్రీద్ పండగ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ అన్నారు. ప్రపంచ వ్యాప్తముగా ముస్లిం సోదర, సోదరీమణులు అత్యంత ఘనముగా జరుపుకునే బక్రీద్ పర్వదినమును పురస్కరించుకొని సోమవారం దిండిగల రాజేందర్ ఇల్లందు పట్టణంలోని ఈద్గాగా వద్దకు వెళ్లి బక్రీద్ ప్రార్ధనలో పాల్గొని ముస్లిం సోదరులకు అలాయ్ భాలాయ్ ని ఇచ్చారు. పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గిన్నారపు రాజేష, అదూరి రవి, రాచపల్లి శ్రీనివాస్, బజారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 108 లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)- గుండాల మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కల్తీ నవ్యకు ఆదివారం నొప్పి రావడంతో భర్త సురేష్ 108కు సమాచారం ఇవ్వగా స్థానిక పిహెచ్‌సి గుండాలకు తరలించారు.నెలలు నిండలేదని కాన్పు అయితే ఇబ్బంది అవుతుంది అని కొత్తగూడెం మాత శిశు కేంద్రం కు రిఫర్ చేయగా మద్యాహ్నం 108 ద్వారానే కొత్తగూడెం వెళ్లి అక్కడ బాగానే ఉందని తెలిపారు.దీంతో బస్ ద్వారా గుండాలలోని నాగారం చేరుకున్నారు. రాత్రి మరల నొప్పులు రావడంతో 108 సమాచారం ఇవ్వగా అంబులెన్స్ వచ్చి ఆసుపత్రికి తరలించే క్రమంలో కొడవటంచ దగ్గర నొప్పులు ఎక్కువ కావడంతో వాహనం పక్కకు నిలిపి కాన్పు నిర్వహించారు. పండంటి ఆడ బిడ్డ కు జన్మనిచ్చింది. ఈఎంటి క్రిష్ణవేణి, పైలట్ ప్రవీణ్‌ను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.



# జూలై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతుకు సిద్ధం కావాలి

**–యమ్.యస్.పి జిల్లా నాయకులు, మండల ఇంచార్జ్జీ నూకల నాగేశ్వరావు మాదిగ**

**ముదిగొండ,సూర్య మేజర్ న్యూస్:-**

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావించి 30 సంవత్సరాల సందర్భంగా జూలై 7న వరంగల్ కేంద్రంగా మాదిగల ఆత్మగౌరవ కవాతును యువతి, యువకులు భారీ ఎత్తున విజయవంతం చేయాలని యమ్.యస్.పి జిల్లా నాయకులు, మండల ఇంచార్జ్జీ నూకల నాగేశ్వరావు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ముదిగొండ ఎమ్మార్పీఎస్, యం.యస్.పి ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం మండల నాయకులు పడిశాల నాగేశ్వరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జులు నూకల నాగేశ్వరరావు మాదిగ, లంజపల్లి భద్రం మాదిగ మాట్లాడుతూ హలో మాదిగ చలో వరంగల్ అనే నినాదాన్ని ప్రతి గ్రామంలో ప్రతి మాదిగ పల్లెకు ప్రతి ఇంటికి తీసుకుపోవాలని, ప్రతి ఒకరు ప్రతి ఇంటి నుండి ఆ సమావేశానికి తరలిరావాలని అన్నారు. డ్రెస్ కోడ్ తెల్లచొక్కా నల్ల పాయింటు తప్పనిసరిగా వేసుకో రావాలని, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి జూలై 7 నాటికి 30 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణము మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయడంలో భాగంగా ముదిగొండ మండలం నుంచి



ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కవాతుకు బయలుదేరే విధంగా నాయకత్వం బాధ్యత తీసుకోవాలని 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ కేంద్రంగా మాదిగల ఆత్మగౌరవ కవాతు దేశమే మాదిగల వైపు చూసే విధంగా మాదిగల కవాతు జరుగుతుందని ఈ కవాతుకు ప్రతి మాదిగ బిడ్డ మాదిగ యువత మాదిగ విద్యార్థి పాల్గొని విజయవంతం చేయాలని జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్టకూరి సురేష్ మాదిగ, యాంద్రాతి నాగరాజు మాదిగ, ఇరుకు రమేష్ మాదిగ, బొడ్డు అనిల్ మాదిగ, నారపొంగు కిరణ్ మాదిగ, అడపా నాగేంద్రబాబు మాదిగ, ఊటుకూరి లక్ష్మణ్ మాదిగ, నారపొంగు జానీ మాదిగ, జొన్నలగడ్డ రవీంద్రబాబు మాదిగ, పడిశాల రాంబాబు మాదిగ పాల్గొన్నారు.

# ఒరిగిన స్తంభాలు వేలాడుతున్న తీగలు

**– సరిచేసిన విద్యుత్ శాఖ అధికారులు, – సూర్య కథనానికి స్పందన**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





విద్యుత్ శాఖ అధికారులు సూర్య పత్రికలో వచ్చిన ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వార్తకు స్పందించి మరమ్మతులు చేపట్టారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలో ఒక వీధిలో విద్యుత్ స్తంభాలు ఒరిగి తీగలు క్రిందకి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయన్న వార్తకు విద్యుత్ శాఖ ఏఇ రవితేజ వెంటనే స్పందించి విద్యుత్ స్తంభాలను, తీగలను సరిచేసి ప్రమాదాన్ని నివారించారు. ఏఈ రవితేజ సూచనలతో విద్యుత్ శాఖ సిబ్బంది యుక్త ప్రాతిపదికన స్తంభాలను సరిచేసి విద్యుత్తు ని పునరుద్ధరించారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యంగా, ప్రమాదకరంగా ఉన్నట్లు తెలిస్తే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని వెంటనే విద్యుత్ శాఖ తగు చర్యలు చేపడుతుందని ఏ ఈ రవితేజ తెలిపారు.


## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన భానోతు జగన్ తండ్రి పెద్దలు బానోత్ సీతారాములు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ సీతారాములు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం, గంగదేవిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, గంగదేవి పాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలి




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెండింగ్ లో ఉన్న పోడు భూములకు పట్టాలు పోడు రైతులకు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. పెనుబల్లి మండలం పార్థసారథిపురం గ్రామంలో సోమవారం పోడు సాగుదారుల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పోడు సాగు దారులు అందరికీ ఐటీడీఏ ద్వారా బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు భూములు పట్టాలు రాని వారికి త్వరగా మంజూరు చేయాలన్నారు. గిరిజనేతర పేదలు పోడు సాగులో ఉన్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. గతంలో గిరిజనుల పై పెట్టిన కేసును ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతి రావు, సంఘం సభ్యులు పాయం రాములు, గుంజ దాసు, సాయం కన్నప్ప, గుంజా గోపాలకృష్ణ, మహేష్, నాగమణి, విజయలక్ష్మి, పద్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిఖిల్ జన్మదిన వేడుకలు

**–ఖమ్మం మదర్ తెరిసా ఆశ్రమంలో అన్నదానం**






**ఖమ్మం సూర్య జూన్ 17 :**

ఖమ్మం నగరం పే బ్యాక్ టు ది సొసైటీ– ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు–(డిఆర్ డిఎ, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ,యూనియన్ జిల్లా అధ్యక్షులు) విజయకుమారి, ప్రిన్సి పాల్ దంపతుల కుమా రుడు చిరంజీవి నిఖిల్ (ఎంబిఏ, ఐఐటి,మద్రాస్) జన్మ దినాన్ని పురస్కరించుకొని, ఖమ్మం మథర్ థెరీసా మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అలాగే ఉన్నత చదువులు చదివే పేద విద్యారులకు కూడా సహాయంగా నిలవాలని జంగం లక్ష్మణ్ రావు– విజయకుమారి దంపతులు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు పాగ యోనా, గ్లోబల్ రిష్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వరికుటి మోహన్ బ్రదర్ రాజు, బెన్నెట్ ,మనోజ్ సిల్వా తదితరులు పాల్గొన్నారు..

# వరసిద్ధి వినాయక మందిరచైర్మెన్గా" వెంపటి రంగారావు"



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు**

స్థానిక కేవీసీమ్ కాలేజి దగ్గర గణేష్ నగర్ లో వున్న వరసిద్ధి వినాయక మందిరం చైర్మెన్ గా వెంపటి రంగా రావును కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వెంపటి మాట్లాడుతూ నపైనమ్మకముతో నన్ను ఎవ్నుకున్నందుకు ఆలయ అభివృద్ధికి నాసాయ శక్తులాపాటుపడతాననితెలిపారు.సెక్రటరి గా మాదినేని లక్ష్మణ్ రావు కోశాధికారి గా రంగా సత్యనారాయణ మందిర కమిటీ గౌరవ అధ్యక్షులు గా పుప్పాల అనంత రామయ్య కార్య వర్గ సభ్యులు గా పోలా వేణు రేచర్లపుల్లయ్య తోట నాగేశ్వరావు మోదుగు లక్ష్మయ్య మాడపాటివెంకటి ఎన్నికయ్యారు.కార్యక్రమం లో కట్ల రంగా రావు మాదినేని దుర్గా ప్రసాద్ కట్ల సంతోష్ మిట్టపల్లి రాఘవ రావు రాము నల్లమోతు లక్షినారాయణ రేచర్ల నాగేశ్వరావు తదితరులకార్య వర్గాన్ని ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలి చేశారు.

# పార్టీ కోసం పనిచేసిన పెరసాని మరువలేము...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**



ఉద్యోగ ధర్మంతో పాటు,సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పెరసాని.రామారావు సేవలను మరువలేమని ఆపార్టీ వైరా నియోజకవర్గ నాయకులు భూక్య.వీరభద్రం నాయక్,బొంతు.రాంబాబు అన్నారు.మండలంలోని తనికెళ్ల గ్రామానికి చెందిన పెరసాని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధాతమే.సోమవారం నిర్వహించిన ఆయన దశ దిన కార్యక్రమాన్నికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం సిఐటియు గ్రామశాఖ కార్యదర్శి అన్నారపు. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కల్యాణ.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ...పెరసాని.రామారావు విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ సంఘంలో పనిచేసి నాయకత్వం వహించి సమస్యల పరిస్కారం కోసం పనిచేశారని గుర్తు చేశారు.రామారావు కుటుంభం మొత్తం కమ్యూనిస్టు సిద్ధాంతం తో ప్రజా సేవకు అంకితమై ప్రజా గొంతుకలో నిలిచారని అన్నారు.ప్రభుత్వంతో కలిసి పనిచేసిన ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతామని,కార్మికులకు కనీస వేతనమం అమలు చేయాలని,కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.నివాళులు అర్పించినవారిలో కొప్పుల.కృష్ణయ్య, ఎర్ర.బాబు,పివి రావు,యూటీఫ్ జిల్లా కార్యదర్శి ఎస్క్.రంజాన్, తాళ్లపల్లి. కృష్ణ,చేరుకుమల్లి. కుటుంబరావు, చింతనిప్పు .నరసింహారావు ,కొనపర్తి.విష్ణుమూర్తి,యాస. తిలక్,కట్ల.సత్యం, నారాయణ, సాంబశివరావు,పద్మిని తిలకం,ఝాన్సీ,సుధ,పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేసిన పోట్ల కవిత

**కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)**



మండలంలోని తీగలబంజర గ్రామంలో డ్రైనేజ్ నిర్మాణా పనులకు సోమవారం జడ్పిటిసి సభ్యులు పోట్ల.కవిత శంఖుస్థాపన చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల.శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న మసీదు కు ముస్లీం పెద్దల సమక్షంలో50వేల నగదును విరాళంగా పోట్ల కుటుంబసభ్యులు అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ..హిందూ ముస్లీమ్స్ సోదరులు అందరం సంతోషంగా ఉండాలని, అన్నదమ్ములగా కలిసిమెలిసి ఒకరి కష్టం మరొకరు బాగసాములై పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యక్రమ%శీ%లో మహబూబ్ ఆలీ, నాగులు,రహీం,సైదా,రసీద్, జలీల్,నసీర్, అబ్దుల్,మోసీన్ పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**



విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ సోమవారం "ప్రజావాణి" కార్యక్రమంలో భాగంగా ముదిగొండ మండలం లోని ముదిగొండ మరియు పమ్మి ఏఈ కార్యాలయాల వద్ద మరియ ఏడిఈ ముదిగొండ కార్యాలయం వద్ద విద్యుత్ వినియోగదారులు వచ్చి తమ యొక్క ఫిర్యాదులను ఇచ్చి వారి యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చని. విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వినియోగదారుల నుంచి తమ యొక్క సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రాలను స్వీకరించారు. అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుంది అన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఏడీఈ భీమ్ సింగ్, ఏఈ మేకపోతుల శ్రీనివాస్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## -సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి


**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



విద్యతోనే ఉజ్వల భవిష్యత్తును పునికి పుచ్చుకోవచ్చని సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి అన్నారు, కారుణ్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం కారుణ్య సర్వీస్ సొసైటీ కార్యాలయం లో మండల పరిధిలోని అన్నారు గూడెం, గోపాలపేట, జగన్నాధపురం, మంగాపురం, నూతనకల్లు, నారాయణపురం గ్రామాలకు చెందిన 320 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, పలకల ను పంపిణీచేశారు, ఈ కార్యక్రమంలో కారుణ్య సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు గొడుగునూరి జాన్సీ, కార్యదర్శి గొడుగునూరి బాలరెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక అధ్యక్షుడు గుమ్మా నరేష్, వేమిరెడ్డి చలపతి రెడ్డి, గొడుగునూరి తిరుపతమ్మ, కృష్ణమ్మ, నరసింహారావు,డి అంకమరాజు, దార సంతోష్, తిగుళ్ల నరసింహారావు,తదితరులు పాల్గున్నారు.

# వివిధ గ్రామాలలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండలం లోని వివిధ గ్రామాలలో సోమవారం బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని రాజేశ్వరపురం లో ఈద్గా లో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ముస్లిం సోదరులకు పలువురు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ సొందుమియా, సిద్ధయ్య, జాన్,ఖాదర్వలీ,గఫార్, ఖాజా మియా తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో ఈద్గా వద్ద సందడి నెలకొంది .ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షర్ఫుద్దీన్,సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,మైశా శంకర్,కడియాల నరేష్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని తదితరులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# టియూడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలకు ఖమ్మం ముస్తాబు

**-ఘనంగా ఏర్పాట్లు చేసిన ఆహ్వాన కమిటీ**
**-ఖమ్మం నగరంలో పలు కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు**
**-మహాసభలకు హాజరు కానున్న 300 మంది ప్రతినిధులు**








**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

టియూడబ్ల్యుజె(ఐజెయు) 3వ రాష్ట్ర మహాసభలకు ఖమ్మం నగరం ముస్తాబైంది. ఈ నెల 19, 20 తేదీల్లో ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్ (అమరజీవి అమర్‌నాథ్ ప్రాంగణం)లో ఈ మహాసభలు జరుగను న్నాయి. ఈ మేరకు ఆహ్వాన కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఖమ్మం లోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రెండు సార్లు రాష్ట్ర మహాసభలకు ఆతిధ్యమిచ్చిన ఖమ్మ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత తొలిసారిగా ఆతిధ్యమివ్వబోతోంది. 300 మంది ప్రతినిధులు హాజరయ్యే ఈ మహాసభలకు ఆహ్వాన సంఘం ఘనంగా ఏర్పాట్లు చేసింది.

**-ప్రచారం ముమ్మరం**

రాష్ట్ర మహాసభల విజయువంతానికి ఆహ్వాన సంఘం ఘనమైన ఏర్పాట్లతో పాటు ప్రచారం ముమ్మరం చేసింది. నగరంలోని కాల్వొడ్డు, జెడ్పీసెంటర్, ఎన్‌టిఆర్ సర్కిల్, బైపాస్ రోడ్‌లోని పలు ఆర్చిలకు యూనియన్ స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లోనూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మహాసభలకు హాజైరెన అతిథులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం గమనార్హం. ఇప్పటికే యూనియన్ స్టిక్కర్లను ఆవిష్కరించి జర్నలిస్టుల్లోకి తీసుకెళ్లిన విషయం విదితమే.

**మహాసభలను ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి**

19న ప్రారంభమయ్యే మహాసభలను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు, సామాజిక వేత్త కూరపాటి ప్రదీప్ స్వాగతోపన్యాసం చేయునున్నారు. జిల్లా విశిష్టత, జర్నలిస్టుల సేవలు, యూనియన్ పోరాటాలు తదితర అంశాలను క్రోడీకరిస్తూ వచ్చిన ప్రతినిధులకు, ఆహ్వానితులకు మహాసభల ఉద్దేశాన్ని వివరించనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మీడియా అకాడమి చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి, వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ పార్ధసారధి రెడ్డి, లోక్‌సభ సభ్యుడు రావుసహాయం రఘురాంరెడ్డి, మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మి నేని వీరభద్రం, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి, ఐజెయు నాయ కులు బల్వీందర్ సింగ్ జమ్ము, ఎస్ ఎన్ సిన్హా, దేవుల పల్లి అమర్, ఎం ఏ మాజీద్, వై నరేందర్ రెడ్డి, డి సోమసు ందర్, కల్లూరి సత్యనారాయణ, అలపాటి సురేశ్ కుమార్, నగునూరి శేఖర్, కె విరాహత్ అలీ తదితర నాయకులు హాజరు కానున్నారు. 20న సాయంత్రంతో మహాసభలు ముగియనున్నాయి. ముగింపు సభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరు కానున్నారు.

**-మహాసభల్లో పలు అంశాలపై తీర్మానాలు**

రాష్ట్ర మహాసభల్లో జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై తీర్మానాలు చేయనున్నారు. ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై తీర్మానాలు చేయనున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి తగిన కార్యాచరణను ఈ మహాసభల్లో రూపొందించనున్నారు.

# భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో

## -కలెక్టర్ గౌతమ్‌కు ఘన సన్మానం





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా కలెక్టర్ గా పని చేసి బదీలీ పై వెళ్తున్న వీ.పీ.గౌతమ్ కు నేలకొండపల్లి భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించి, రామదాసు చిత్ర పటం ను బహుకరించారు.స్థానిక రామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి పట్ల కలెక్టర్ చూపిన చోరవ,జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన సహాయ సహకారాలు అందించిన విషయం ను గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి,నంచర్ల దేవీప్రసాద్,మన్నె కోటేశ్వరరావు, కర్నాటి శంకర్రావు ఓరుగంటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నయ్య ఆరోగ్యం ఎలా ఉంది



**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 17 :**

పట్టణంలో మధిర రోడ్ లో నివాసం ఉంటున్న ఆర్టీసీ సంస్థ విశ్రాంతి ఉద్యోగి లక్కినేని నరేంద్రబాబు జీర్ణ సంబంధ వ్యాధితో కొంత కాలంగా బాధపడుతూ ఉన్న విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా, విషయం తెలుసుకున్న తన సోదరుడు లక్కినేని రమేష్ తన సోదరుడు నరేంద్ర బాబు గృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులు గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో లక్కినేని రమేష్ దామాల రాజు, ఉబ్బన శ్రీనివాసరావు, ఉబ్బన ఏసు తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ మక్వానను సన్మానిస్తున్న ప్రముఖులు

**కొణిజర్ల జూన్ 17 సూర్య న్యూస్**

దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో జరిగినఆల్ ఇండియా తపాలా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సమావేశం లో జాతీయ చైర్మన్ కమిషనర్ కిషోర్ మక్వానాను ప్రముఖులు సన్మానించారు.సోమవారం జరిగిన ఆల్ ఇండియా తపాలా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సమావేశంలో కిషోర్ మక్వానాను సాల్వాతో మెమెంటో అందజేసి యూనియన్ నేతలు సత్కరించారు.ఈ సందర్భంగా వారు యూనియన్ బలోపేతం యూనియన్ యొక్క హక్కులు భవిష్యత్తులో చేపట్టనున్న పలు కార్యక్రమాలను తీర్మానాలను ఈ సమావేశంలో ప్రవేశపెట్టారు.కిషోర్ మక్వనాను సాల్వతో సత్కరించి వారి యొక్క సేవలను సెంట్రల్ హెడ్ కోటర్స్ సి హెచ్ ఓ ఢిల్లీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ జాతీయ అంబేద్కర్ సేవారత్న దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ శ్రీనివాసరావువారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు




సామయ్య ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఏఎస్ చలపతి గిరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రాముఖ్యత ఇచ్చి సాటి మనిషికి సహాయ పడే మనసు అలవర్చుకోవాలి

## -జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి ప్రతి వ్యక్తి త్యాగానికి ప్రాముఖ్యత ఇచ్చి సాటి మనిషికి సహాయం చేసే మనసు అలమరుచుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసుల్లో స్వార్థం ద్వేషం విడనాడి సాటి మనిషికి సహాయపడే మనసు అలవర్చుకోవాలని ఆయన కోరారు. హిందూ ముస్లింలు స్నేహపూరకంగా ఉంటూ మనసుల మధ్య త్యాగరీతిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. బక్రీద్ పండుగ ఉద్దేశం బక్రీద్ సారాంశం. హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగను జరుపుకుంటారన్నారు.త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగ స్ఫూర్తిగా సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షేక్ జానీ జైల లాలు షేక్ సలీం నజీర్



మసూద్ మహబూబ్ పాషా యాకోబ్ పాషా నాగుల మేర ఆఫ్రిద్ రషీద్ జోన్ పాషా తదితరులు పాల్గొన్నా

# యు.పి.ఎస్సి సి -శాట్ కోచింగ్ ప్రోగ్రాంకు దరఖాస్తులు ఆహ్వానం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్, బంజరాహిల్స్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న యు.పి.ఎస్సి సి- శాట్ 2024-25 (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2024) కోచింగ్ ప్రోగ్రామ్ కొరకు 2024 - 2025 సంవత్సరమునకు తెలంగాణ లోని 33 జిల్లాల నుండి ఎస్సి, ఎస్టీ. బిసి, మైనారిటీ దివ్యాంగ,నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టి.ఎస్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారు తెలిపినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ హానరరీ డైరెక్టర్ సి హెచ్ వీరభద్రం లు ఒక ప్రకటన లో తెలిపారు. tsstudycircle.co.in Director, TGSC Study Circle, Road No: 14, Opp: KBR Park, Banjara Hills, Hyderabad- 500034, 56 17-06-2024 2 10-07-2024 లోపు తమ తమ అప్లికేషన్స్ ను సమర్పించవలెనని డైరెక్టర్ నరసింహా రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు . దరఖాస్తు దారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 2024-25 సంవత్సరంనకు 3 లక్షలకు మించరాదని, ఏదైన గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై యుండవలెనని, ఇది ఫుల్ టైం రెసిడెన్షియల్ కోర్స్ గనుక దరఖాస్తు దారుడు ఉద్యోగిగా ఉండరాదని తెలియజేయడమైనది. 21-07-2024 న ఎంట్రన్స్ టెస్ట్ జరుపబడునని తెలియజేయడమైనది. పరీక్ష కేంద్రము,హాల్ టికెట్స్ డౌన్ లోడ్ వగైరా విషయాలు తదుపరి తెలుపబడునని తెలియజేశారు.వివరాలకు TSSC Study Circle, Hyderabad 2 040-23546552, 8121626423 , హానోరరీ డైరెక్టర్ 9848494290 నెంబరు ను సంప్రదించగలరు.

# నేడు కూసుమంచి మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమంచి మండలంలో నేడు పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా మండలంలోని ముత్యాలగూడెం, లోక్యాతండా, గట్టుసింగారం, కూసుమంచి, మల్లాయిగూడెం, నాయకన్ గూడెం గ్రామాలను సందర్శిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇటీవల చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. కావున పాలేరు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ప్రతి మనిషికి జన్మదిన వేడుక దేవుడిచ్చిన వరం

## -దైవ వర్ధమానికుడు.పాస్టర్.వి. దేవిడ్ రాజు







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇస్పంపల్లి గ్రామంలో సంఘ సభ్యులు బంధువుల సమక్షంలో క్రీస్తు యేసు నామములో హైరా జన్మదిన వేడుక తాత - అమ్మమ్మ గృహంలో పాస్టర్.వి.దేవిడ్ రాజు, సంఘ సభ్యుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలతో ఘనంగా నిర్వహించారు.అనంతరం పాస్టర్ ప్రత్యేక ప్రార్థనతో,సంఘ సభ్యులు సమక్షంలో హైరా కేక్ కట్ చేసి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్ దేవిడ్ రాజు మాట్లాడుతూ... ప్రతి మానవుడికి జన్మదినం దేవుడిచ్చిన బహుమానం అని వెల్లడించారు.రక్షకుడైన ప్రభు ఏసుక్రీస్తు నామము లో జన్మదిన వేడుక జరుపుకోవడం ఆశీర్వాదం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, బంధువులు,స్నేహితులు, రక్తసంబంధికులు సమక్షంలో నిర్వహించడం జరిగింది.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## - పోలీసులు అదుపులో 8 మంది పేకాట రాయుళ్ళు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

వియ్యం బంజర ఎస్సై కె వెంకటేష్ పేకాట స్థావరంపై తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. పెనుబల్లి మండలం పాత కారై గూడెం సరిహద్దుల్లో నల్లబోతు పెద్దబాబు మామిడి తోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మంది పేకాట రాయిలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.11వేలు నగదు మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి పేకాటరాయులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇంట్లో దొంగలు పడ్డారని ఫిర్యాదు

## - 12 తులాలు బంగారం, 70 వేల నగదు అపహరణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో శనివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. ముత్తగూడెం గ్రామ శివారు సీతారాంపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి ప్రతాపరెడ్డి తమ కుటుంబ సభ్యులు ఇంటి తలుపుకి గడి పెట్టి బయట నిద్రిస్తుండగా గుర్తు తెలియని దొంగలు ఇంటిలోనికి ప్రవేశించి బీరువా పగలగొట్టి లాకర్ లో ఉన్న బంగారపు ఆభరణాలు సుమారు 12 తులాల బంగారం రూ.70 వేలు నగదుని దొంగిలించినారని వియ్యం బంజర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయ దంతో ఎస్ఐ కే. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాష్ట్ర మహాసభలకు ముస్తాబైన ఖమ్మం

## -నేడు రాష్ట్ర కార్యవర్గ సమావేశం,-రేపటి నుంచి మహాసభలు
## -హాజరు కానున్న మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి
## -ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి, హాజరు కానున్న మంత్రి తుమ్మల




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలకు ఖమ్మం ముస్తాబైంది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఖమ్మం నగరం రాష్ట్ర మహాసభలకు -అతిథ్యమివ్వనుంది. రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 19, 20 తేదీల్లో ఖమ్మంలోని అమర్ నాథ్ ప్రాంగణంలో జరగనున్న విషయం విధితమే. మహాసభల ప్రారంభానికి ముందు మంగళవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. సమావేశానికి ముఖ్య అతిథిగా మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐజెయు పూర్వ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ఐజెయు అధ్యక్షులు బల్విందర్ సింగ్ జమ్ము, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ఎన్ సిన్హా, జాతీయ కార్యదర్శులు వై. నరేందర్‌రెడ్డి, సోమసుందర్, కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, విరహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ హాజరు కానున్నారు. ఈనెల 19న ప్రారంభమయ్యే మహాస భలను రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనుండగా ప్రారంభ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

**-ముస్తాబైన ఖమ్మం :**
టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభలకు ఖమ్మం నగరం ముస్తాబైంది. ఇప్పటికే విస్తృత ప్రచారం నిర్వహించిన యూనియన్ జిల్లా కమిటీ మహాసభలు జరుగుతున్న అమర్నాథ్ ప్రాంగణం (ఉషా హరి కన్వెన్షన్) -లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతినిధులకు స్వాగతం చెబుతూ ఖమ్మం పట్టణంలో భారీగా ఫ్లెక్సీలను, స్వాగత ద్వారాలను ఏర్పాటు చేశారు. ఈ మహాసభలకు హాజరయ్యే ప్రజా ప్రతినిధులకు, అతిథులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

**-హాజరు కానున్న 250 మంది ప్రతినిధులు**
టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలకు ప్రతినిధులుగా 250 మంది హాజరు కానున్నారు. ఐజెయు జాతీయ నాయకత్వంతో పాటు 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, 11 రాష్ట్రాల నుంచి సౌహార్ద ప్రతినిధులు హాజరు కానున్నారు. ఖమ్మం నగరం మూడు రోజుల పాటు వీరికి ఆతిథ్యమివ్వనుంది. మహాసభల ఆహ్వాన సంఘం దాదాపు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. సబ్ కమిటీలతో మహాసభ విజయవంతానికి పకడ్బందీ ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగుతుంది.




# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో గాయత్రీ హోమం





**ఖమ్మం : సూర్యా ప్రతినిధి**
గుట్టల బజార్ శ్రీ రామకృష్ణ విద్యాలయం పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా గాయత్రీ హోమం నిర్వహించారు . పాఠశాల పునః ప్రారంభం రోజులలో హోమం చేయడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. రోజున హోమంలో శ్రీ యుగందర్ దంపతులు కూర్చు న్నారు. ప్రబంధకారిని సభ్యులు ప్రాంత శైక్షనిక్ ప్రముఖ్ శ్రీ నల్లాను చక్రవర్తుల కృష్ణమాచార్యులు , విభాగ్ శైక్షనిక్ ప్రముఖ్ చింతకింది కృష్ణమూర్తి , జిల్లా విభాగ్ కార్యదర్శి శ్రీ వేమవరపు సుబ్బారావు , ఆచార్యులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు .

# జిల్లా ఫారెస్ట్ అధికారులతో డిప్యూటీ సీఎం ప్రత్యేక సమావేశం

**సూర్యా ప్రతినిధి ఖమ్మం.**
మధిర నియోజకవర్గంలో పర్యటక ప్రాంతాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరా తీశారు ఆయన ఆదేశాలమేరకు మధిర నియోజకవర్గం పరిధి ఎర్రుపాలెం మండలంలోని ఇనిద్రమ్మ చెరువు ప్రాంతాన్ని జమలాపురం గుడి ప్రాంతంలో జమలాపురం అర్బన్ పార్క్ గుబ్బలమంగమ్మ తల్లి పర్యాటక ప్రాంతాలను గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు అటవీ అధికారులు సోమవారం వివరించటం జరిగింది. మధిర నియోజక వర్గంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయటంతోపాటు సమీప గ్రామాలలో ఉపాధిని కల్పించటమే లక్ష్యంగా ప్రణాళికలను వివరించటం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో సిద్దార్థ విక్రమ్ సింగ్, డీఎఫ్ఓ ఖమ్మం మంజుల, ఎఫ్ డి ఓ ఖమ్మం విజయలక్ష్మి, ఎఫ్ ఆర్ ఓమధిర పాల్గొనటం జరిగింది.



# బైక్‌పై వస్తున్న వ్యక్తిని ఆపిన పోలీసులు.. అతని బ్యాగ్ చెక్ చేయగా ఓర్నీ

**సూర్యా ప్రతినిధి**
అస్సలు మాట వినడం లేదు. విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకు దొరికి జైళ్లకు వెళ్లి వచ్చి కూడా బుద్ధి మార్చుకోవడం లేదు. మళ్లీ అక్రమ దందాకు పూనుకుంటున్నారు. ఈ మధ్య గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్మడం ట్రెండింగ్‌గా మారింది. ఆశా చాక్లెట్, న్యూట్రిన్ చాక్లెట్, క్యాడ్‌బరీ చాక్లెట్‌లాగే గంజాయి చాక్లెట్ కూడా మార్కెట్‌లో ఈ మధ్య కనిపిస్తుంది. గంజాయితో తయారైన మాయదారి చాక్లెట్ ముక్కలివి. చాక్లెట్టే కదా అని ఓపెన్ చేస్తే%ే% లోపల నల్లటి పదార్థం.. గుప్పుమన్న గంజాయి వాసన. ఒక్కో చాక్లెట్ ధర మినిమమ్ 15 రూపాయలు. మాగ్జిమమ్ 30 రూపాయలు. మొదట్లో ఫ్రీగానే ఇచ్చి తియ్యటి మాటలతో చిన్నపిల్లల్ని మచ్చిక చేసుకుంటారు.. వాళ్లు కొద్దికొద్దిగా బానిసలుగా మారాక.. పైసలిస్తేనే చాక్లెట్లంటూ కౌంటర్లు తెరుస్తారు. మత్తు చాక్లెట్లు తయారుచెయ్యడం, తెలిసిన వాళ్లకి మాత్రమే అమ్మడం, స్కూల్స్, కాలేజీల దగ్గర పాన్ డబ్బాలే అడ్డాలుగా చిన్నపిల్లలే టార్గెట్‌గా అమ్మకాలు జరపడం.. ఇలా కల్చర్ ఇప్పుడు గుబులు రేపుతోంది. తాజాగా ఉత్తర్‌ప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రతి శనివారం జరిగే పార్టీలపై ఎక్సైజ్ పోలీసులతో కలిసి డ్రగ్ టాస్క్‌ఫోర్స్ బలగాలు సోదాలు నిర్వహిస్తుంటాయి. ఈ క్రమంలోనే ఓ వ్యక్తి బైక్‌పై గంజాయి చాక్లెట్స్ తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.7 లక్షలు విలువైన 1.65 కిలోల గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు సీజ్ చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.. రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరుగుతోన్న దృష్ట్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.



# సింగరేణి కార్మిక సంఘ నాయకులతో బొగ్గు పెన్షన్ దారుల భేటి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కోల్ మైన్స్ పెన్షన్ పెంచాలని, చమురు సంస్థల్లో విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చినట్లుగా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని సింగరేణి రిటైర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండం రాజ్ రామచందర్‌రావు కోరారు. సోమవారం సింగరేణి భవన్ హైద్రాబాద్ లో సింగరేణి గుర్తింపు సంఘ అధ్యక్షులు వాసి రెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్య దర్శి కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం సెక్రెటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్‌లతో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికేర్ స్కీం(సీపీఆర్ ఎస్) ప్రస్తుతం ఎనిమిది లక్షల పరిమితి నేటి వైద్య సేవలకు సరి పోవుట లేదని, నేటి ధరలతో అనుగుణంగా మెడికల్ పరిమితి పెంచి ఆదుకోవాలని హైద్రాబాద్‌లో నెల వారి మందులు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరారు. గత రెండు నెలల క్రితం జరిగిన సీపీఆర్ ఎస్ ట్రస్టు బోర్డ్ సమావేశంలో జరిగిన నిర్ణయాలను అమలు పరచాలని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ చట్టం సవరించి బొగ్గు పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వం లేఖ వ్రాసి, అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని రావాలని, అతి తక్కువ కోల్ మైన్స్ పెన్షన్ పొందుతున్న వారికి కూడా ఆసరా పెన్షన్ ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన కార్మిక సంఘ నాయకులు త్వరలో కేంద్ర, రాష్ట్ర మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పై నివేదిక ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్.సి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.బాబురావు, మాజీ డైరెక్టర్ జె.వి.దత్తాత్రేయులు, నర్సింగ్‌రావు, జి.కనకయ్య, పూర్ణ ప్రకాష్, సాయిరాంగౌడ్, వెంకటరమణ, మాధవ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, మోట పలుకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్



**– ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే కుట్రలను సమిష్టిగా ఎదుర్కొందాం**
**– కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**
**– బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణ పరిధిలోని బొడగుట్ట, రుద్రంపూర్ ఈద్గా, మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారాత్యమ లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని, 3.0 మోడీ ప్రభుత్వంతో మరింత ప్రమాదం ఏర్పడబోతున్న పరిస్థితిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి




ఎస్ కె.సాబీర్‌పాషా, ముస్లీం మైనార్టీ నాయకులు, పెద్దలు నయిమ్ ఖురేషి, ఫారూఖ్ యజ్దాని, అమీర్, అన్వర్, సాదికుల్లా హుస్సేన్, ఖలీల్, ఖమర్, ఇబ్రహీం, అయూబ్, ఇక్బల్, అబ్దుల్‌రబ్, గౌస్, షమీఉల్లా, బషీర్, ఆబిద్, యాసిన్, ఇస్మాయిల్, సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎండి. యూసుఫ్, జహీర్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదర సోదరీమణులు జరుపుకునే పండుగ బక్రీద్ అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెంలోని బోడ గుట్ట వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు దిశా నిర్దేశనం చేసేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని,జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ ఇస్తోందన్నారు.తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచేపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సాయి, వంగా రవిశంకర్, తడికమళ్ళ దిలీప్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు కాచనపల్లి మసీదులలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరిని ఒకరు అలై బలై చేసుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండాల కాచనపల్లి ముస్లిం సోదరులు అస్గర్ యాకూబ్, సాబీర్, అబ్దుల్ నబీ, రషీద్, సాహెబ్, అక్తర్, మహమూద్, మౌలిసాబ్ అక్తర్ అన్సారి, సుభాని, పాష, ఖదీర్, యూసుబ్, మగ్బూల్, యాకూబ్, జావీద్, వాజిద్, నయీమ్, ఫసి, ముజీబ్, షకీల్, కుదూస్, అజ్జు, రోషన్, ఇస్రార్, సమీర్, పప్పీ, రేహాన్, అఫ్రోస్, ఇమ్రాన్, షారుఖ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కి ఆర్థికసహాయం చేసిన స్నేహితులు

కరక గూడెం,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని దేవర నాగరం గ్రామానికి చెందిన గోగ్గలి సాగర్ కి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా అతనితో చదువుకున్న ఎస్ఎస్‌సి స్నేహితులు కలసి అతని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కొంత సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిత్రులు ఈశం నరేష్,రామారావు ,కిషోర్,బాబురావు,పూర్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలకు సరుకు అమ్మొద్దని అనలేదు - ప్రొద్దుటూరు నాగేశ్వరరావు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఫెర్టిలైజర్స్ షాప్ డీలర్స్ రైతులకు సరుకు అందజేయడమే ప్రధాన లక్ష్యంగా వ్యాపారం నిర్వహిస్తున్నామని, రైతన్నలకు సరుకు అమ్మ వద్దని అనలేదని ఇల్లందు ఫెర్టిలైజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రైతు ఉంటేనే దేశం బాగుంటుందని అదే రైతు ఉంటేనే మేము బాగుంటామని అని అన్నారు. ఏ ఒక్క రైతుకి సరుకు ఇవ్వద్దని ఎక్కడ కూడా ఫెర్టిలైజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ షాప్ డీలర్స్ అనలేదు అని అన్నారు. మాపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మమ్మల్ని ఇబ్బందులు గురిచేస్తున్నారని తెలిపినారు. కొంత మంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని రైతులను ఆయన కోరారు. ఎవరన్నా గతంలో జరిగిన పరిణామాలకు డీలర్ మిత్రులు అభద్రతా భావానికి లోనయి అలాంటి పనులు చేస్తే వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడ వ్యాపారం చేస్తున్నాం.రైతులు లేనిది మేము లేము, మాకు రైతన్నలే దేవుళ్ళు. దయచేసి రైతన్నలందరూ అథరైజ్డ్ లైసెన్స్ ఉన్న డీలర్ మిత్రుల దగ్గర మాత్రమే విత్తనాలు పురుగుమందులు ఎరువులు కొనుగోలు చేయాలని ఫెర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా తెలుపుతున్నానని అన్నారు.

## విద్యుత్ అధికారులకు పామాయిల్ రైతు సంఘం వినతి

-విద్యుత్ శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో పామ్ ఆయిల్ రైతులు ఎదుర్కొంటున్న కరెంట్ లైన్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ అధికారులకు ఆయిల్ ఫామ్ గ్రోవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో వేలాది ఎకరాల్లో గత అనేక సంవత్సరాలుగా పామ్ ఆయిల్ తోటలు వేసి ఉన్నాయని, అట్టి తోటలు ఇపుడు పెరిగిన చెట్లు అవడం వలన గతంలో వేసి ఉన్న కరెంట్ లైన్ లు ఇపుడు చెట్లు కు తగిలి కరెంట్ పోవడం, ట్రాన్స్ ఫారాలు ట్రిప్ అవ్వటం, మోటార్లు కాలి పోవడం జరుగుతుందన్నారు. దీంతో అట్టి ఎల్‌టి లైన్ లు లేదా ట్రాన్స్ ఫారాలు వలన రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని కావున అట్టి లైన్ లు మార్చి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు. అశ్వారావుపేట, దమ్మపేట రెండు మండలాల పరిధిలో ఉన్నటువంటి సబ్ స్టేషన్ ల పరిధిలో సరిపడా సిబ్బంది లేరని తెలుస్తుందని దాదాపు ఈ రెండు మండలాల పరిధిలో 100 మందికి పైగా సిబ్బంది కొరత ఉన్నదని తెలుస్తుందని కాబట్టి మీ పై అధికారులు ద్వారా ముందు మీ సిబ్బంది సమస్య పరిష్కరించుకొని పామాయిల్ రైతులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. విద్యుత్ శాఖ, హార్టికల్చర్ డిపార్ట్ మెంట్, ఆయిల్ ఫెడ్ అధికారులు ద్వారా పామాయిల్ తోటల్లో ప్రస్తుతం ఉన్నటువంటి విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు జోక్యం చేసుకొని, భవిష్యత్తులో తోటలు వేసే రైతులకు అవగాహన కల్పించి, కరెంట్ సమస్యలు ఎదురుకాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె పుల్లయ్య, దండు శివరామ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన మెచ్చా

అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)-మండల బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ భూక్యా ప్రసాద్ మాతృమూర్తి దుర్గమ్మ సోమవారం మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. దుర్గమ్మ భౌతికకాయంపై మెచ్చా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వగ్గెల పూజ, యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రెడ్డి, జూపల్లి రమణరావు, సంపూర్ణ, రవి, నవీన్, శ్రీరామ్‌మూర్తి, హరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ న్యాయవాది నిమ్మల సోమిరెడ్డి కి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నివాళి



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్ )- కొత్తగూడెం కోర్టుల్లో గత 30 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ నిన్న మృతి చెందిన నిమ్మల సోమిరెడ్డి భౌతిక కాయానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మక్కడ్ మాట్లాడుతూ వామపక్ష రాజకీయాల్లో పని చేసిన సోమి రెడ్డి, క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలిగాక, కొంత కాలం ఆ వ్యాపారం చేశారని ఆ తరువాత న్యాయవాదిగా స్థిర పడ్డారని ఆయన అన్నారు. న్యాయవాదిగా ఉన్న సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఆ నాటి శాసన సభ్యులు రాం రెడ్డి వెంకట రెడ్డికి ముఖ్య అనుచరునిగా ఉన్నారని మక్కడ్ గుర్తు చేశారు. అనుభవగ్నుడైన ఒక సీనియర్ న్యాయవాదిని కోల్పోవటం దురదృష్టం అని, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సోమిరెడ్డి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కిలారు పురుషోత్తం రావు పాల్గొన్నారు.

## నేడు టియుడబ్ల్యూజె టిజెఎఫ్ విస్తృత స్థాయి సమావేశం

-హాజరుకానున్న టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-**

టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఉమ్మడి జర్నలిస్టుల విస్తృత స్థాయి సమావేశం నేడు ఖమ్మంలో జరుగనుంది. ఖమ్మం కొత్త మునిసిపాలిటీ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న డీపీఆర్ సీ భవనంలో ఉదయం 10గంటలకు ప్రారంభం కానుంది. ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజారే, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) రాష్ట్ర కోశాధికారి పి.యోగానంద్, టెంజూ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి, టెంజూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.రమణ కుమార్ తదితరులు హాజరుకానున్నారు.ఈ సమావేశంలో ప్రధానంగా జర్నలిస్టుల సమస్యలైన ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డుల రెన్యూవల్, రెండో దశ అక్రిడిటేషన్ల మంజూరు కోసం నెలలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరుతూ, అక్రిడిటేషన్ గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్నందున కొత్త కార్డుల మంజూరు, బస్ పాసులు రెన్యూవల్స్, జర్నలిస్టుల హెల్త్ కార్డులు, రైల్వే పాసులు పునరుద్ధరించాలనీ, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాలయాల్లో 50శాతం రాయితీ, మండల స్థాయి జర్నలిస్టులకు సైతం రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలనీ తదితర కీలకాంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని విలేకరులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ఈద్-ఉల్-అధా వేడుకలు

- ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు





చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) -ముస్లిం సహోదారులు సోమవారం చంద్రుగొండ లోని ఈద్గా ప్రార్థనా మందిరంలో ఈదుల్ అదా (బక్రీద్)పండుగను ఘనంగా జరుపుకున్నారు.అల్లాహ్ భక్తుడు ఐన ఇబ్రహీం త్యాగ నిరతికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. 4000 ఏళ్ల క్రితం ఇబ్రహీం తన రాజ్యంను, భార్యబిడ్డలను త్యాగం చేస్తాడు. చివరికి తన కొడుకును కూడా త్యాగం చేయాలని నిచ్చెహించి (కుర్భాని ) చేయుటకు సిద్ధపడగా దైవం ఆయనను కాపాడుతాడు. కుర్భాని కోసం గొర్రె పిల్లను ఆయనకు బహుకరించటం జరుగుతుంది. ఇబ్రహీం ఈ త్యాగం చేస్తారు. కనుక ముస్లిం సహోదరులు కూడా ఈద్-ఉల్-అధా ఆయనలాగే కొద్దో గొప్పో ఎటువంటి అప్పు సప్పు లేని ధనవంతులు తమ సంపాధన నుంచి పేదలకు దానం చేసి తరించాలని, ఈ పండుగ ప్రధాన ఉద్యేశం. పండుగ రోజు ముస్లింలు ప్రార్థనా మందిరంలో నమాజు చేసి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. చంద్రుగొండ జామా మజీద్ ముక్తి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో ఈదుల్ అదా ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. పోలీసులు ప్రార్థన మందిరం వద్ద భద్రత చర్యలు చేపట్టారు.

## ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడమే యువజన కాంగ్రెస్ లక్ష్యం

- రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్.

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని గోపాలరావుపేట గ్రామ నివాసి పురిటి మహేష్ కొద్దికాలం క్రితం రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా తోగ్గూడెం గ్రామ శివారులో రోడ్డుపై బర్రెలు అడ్డు రావడంతో వాటిని ఢీకొని తీవ్రంగా గాయాలపాలయ్యాడు. అతనిని భద్రాచలం హాస్పిటల్ కి తరలించారు. మహేష్ కి జరిగిన ప్రమాద వివరాలు తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్ తన పెద్ద మనసును చాటుకొని చికిత్స నిమిత్తం రూ 5000 ల ఆర్థిక సాయం అందించారు. పినపాక మండలంలో ఆపదలో ఉన్నవారికి, అభాగ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా అచ్చా నవీన్ స్పందిస్తున్న తీరు పట్ల పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం కనకయ్య, పసల రాము, కొంపెల్లి నాగయ్య, వడ్డె వినోద్, చింతల వెంకన్న, మార్త మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఐటీ విభాగానికి జాతీయస్థాయి అవార్డు



**-ఎక్స్ ప్రెస్ కంప్యూటర్ వారిచే బహూకరణ**
**-సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అభినందనలు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )- సింగరేణి సంస్థ ఉద్యోగుల సమాచారానికి, సేవలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వాడుతున్నందుకు గుర్తింపుగా ఎక్స్ ప్రెస్ కంప్యూటర్ అనే సంస్థ వారు జాతీయస్థాయిలో అత్యుత్తమ ఐటీ సేవల కంపెనీగా సింగరేణికి అవార్డును అందజేశారు.ఆదివారం రాత్రి జైపూర్ లో జరిగిన జాతీయస్థాయి సమావేశంలో ఈ అవార్డును సింగరేణి సంస్థకు ప్రదానం చేశారు. సోమవారం ఉదయం సింగరేణి భవన్ లో జీఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్ నేతృత్వంలో ప్రాజెక్టు మేనేజర్ ఈఆర్‌పీ హర ప్రసాద్, ఐటీ డిప్యూటీ జనరల్ మేనేజర్లు హరి శంకర్, హరి ప్రసాద్, మేనేజర్ ఐటీ రామలక్ష్మయ్య ఈ పురస్కారాన్ని సీఎండీ ఎన్.బలరామ్ అందజేశారు. సింగరేణి సంస్థ కు ఎంటర్ప్రైజ్ అప్లికేషన్ కేటగిరీలో ఈ అవార్డు లభించింది. ఉద్యోగుల సమస్త సమాచారం, ప్రమోషన్లు, తదితర అన్ని విషయాలను ఎంప్లాయి పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పొందుపరుస్తున్నందుకు ఈ జాతీయస్థాయి సమావేశంలో ప్రత్యేక ప్రశంస లభించింది. సింగరేణి సంస్థ ఎస్ ఏ పి ని (ఎంటర్‌ప్రైజ్ రిసోర్సు ప్లానింగ్ సాఫ్ట్ వేర్) అమలు జరిపిన దేశంలోని మొట్టమొదటి బొగ్గు కంపెనీగా కూడా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకుంది.ఈ నేపథ్యంలో ఉద్యోగుల సమాచారాన్ని డిజిటలైజ్ చేస్తున్నందుకు మరో అవార్డు లభించడం పట్ల సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలియజేశారు. అనతి కాలంలోనే సింగరేణి సంస్థను పేపర్ లెస్ కంపెనీగా రూపుదిద్దాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఎస్ ఏ పి ద్వారా ముఖ్యమైన విభాగాల లావాదేవీలు మొత్తం కంప్యూటర్ ఆధారంగా నిర్వహిస్తున్నామని, ఇకపై సింగరేణిలోని అన్ని లావాదేవీలు కూడా ఈ ఆర్ పి ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )- సింగరేణి సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాలమేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా 45 సంవత్సరాల వయస్సు పైబడిన సింగరేణి మహిళా ఉద్యోగులు,అర్హత గల ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యుల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ వారిచే ఈనెల 19 వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొత్తగూడెం లోని కేసిఓఏ క్లబ్ లో బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించబడునని చీఫ్ మెడికల్ అధికారి పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. ఈ స్క్రీనింగ్ క్యాంపులో పరీక్షలు చేయించదలుచుకున్న సింగరేణి మహిళా ఉద్యోగులు మరియు అర్హత గల ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు ఈనెల 18 తేదీలోపు సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో 3 వ నెంబర్ వార్డు నందు పేర్లు నమోదు చేయించుకోవాలని, నమోదు చేయబడిన మహిళలకు మాత్రమే ఈ స్క్రీనింగ్ క్యాంప్ లో పరీక్షలు చేయబడునని, కావున ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## “అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్”లో ప్రతిఒక్కరు పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటాలి.

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 23 వ తేదీన అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భాన్ని పురస్కరించుకొని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్వర్యంలో జిల్లాలో ఈ నెల 20 వ తేదీ నుండి 23 వ తేదీవరకు జరిగే ఒలింపిక్ డే రన్ టిషర్ట్లను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన క్యాంపు ఆఫిస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భముగా అయన మాట్లడుతూ యువత క్రిడలవైపు తమ దృష్టి ఉంచాలని, ఒలింపిక్స్‌లో మన దేశానికి ప్రతినిత్యం వహించి మెడల్ సాధించటానికి నిరంతరమూ క్రీడల వైపు కృషి చేయలని, ఒలింపిక్స్ క్రీడలలో మన దేశం తరుపు పాల్గొనటం గొప్ప అనుభూతిని ఇస్తుందని, ఈ ఒలింపిక్ డే రన్ లో రన్ చేయటం ద్వారా ప్రతి క్రిడాకారుడు, విద్యార్థి ఒలింపిక్స్ క్రీడల వైపు చిన్న తనము నుండి స్ఫూర్తి పొంది మంచి క్రిడాకారులుగా మారతారని ఆశించారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు ఈ ఒలింపిక్ డే రన్‌లో పాల్గొని ఒలింపిక్ క్రీడా స్ఫూర్తిని చాటాలని కొరారు. ఈ సందర్భముగా బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ ఒలింపిక్ డే రన్ 20 వ తేదీ దమ్మపేటలో ప్రారంభమయి 21 వ తేదీ భద్రచలం, మణుగురు మీదిగా 22 వ తేదీ ఇల్లందు, 23 వ తేదీ కొత్తగుడెం లో ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రములో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇండియన్ స్టయిల్ రెస్లింగ్ అసోసియేషన్ సెక్రటరి బరిగెల భూపేష్, జిల్లా బేస్ బాల్ అధ్యకులు జూన్సన్ సుధాకర, సెక్రటరి ఇల్లుటూరి ప్రవీణ్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి పి.నాగేందర్, పిఈటిలు అక్బర్, ఇందు, సామర్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభురాజు రెండవ చిత్రం (టాలెంట్) ఫస్ట్‌లుక్ పోస్టర్ లాంచింగ్

**- సినీ నిర్మాత ప్రభురాజుకి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి**
**- టీపీసీసీ నాయకులు వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్.**




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెంలోని స్థానికుడు ప్రభురాజు నిర్మించిన మొదటి చిత్రం నీ ప్రేమకై అభిమాని రెండో సినిమా టాలెంట్ మన జిల్లాకి గుర్తింపు తేవాలని డాన్స్ మాస్టర్ సినీ నిర్మాత ప్రభు రాజుకి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి టీపీసీసీ నాయకులు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నృత్య కళాకారుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఫిల్మ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఫిలిం ఛాంబర్, కొత్తగూడెం లేపాక్షి హెూటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బాంబేలో మొదలైనటువంటి సినీ పరిశ్రమ బ్లాక్ అండ్ వైట్ తరువాత కాలక్రమేన బెంగళూరులో మొదలై తర్వాత నందమూరి నటసింహం అన్న ఎన్టీఆర్ సారథ్యంలో హైదరాబాదులో చిత్ర పరిశ్రమ ఏర్పాటు అయిన తర్వాత లోకల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం ప్రముఖ కొరియోగ్రాఫర్ ఫిలిం డైరెక్టర్ ప్రభురాజు ఆధ్వర్యంలో చిత్రికరించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఫిలిం ఛాంబర్‌తో పాటు ప్రభురాజు స్వీయ దర్శకత్వంలో రెండవ చిత్రం (టాలెంట్) ఫస్ట్‌లుక్ పోస్టర్ లాంచింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవాని, కొచ్చర్ల జోసెఫ్, డాక్టర్ పూర్ణచంద్రరావు, తెరాల వీరభద్రం, పూల రవీందర్, లాల్ సింగ్ నాయక్, ఎస్కే.మహబూబ్ ఆలీ, ఉమ్మడి జిల్లాల నృత్య కళాకారులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తపరిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సినిమాలను తీసి దేశానికి ప్రపంచానికి మన జిల్లా పేరు వినిపించేలాగా చేయాలని వారు ప్రభు రాజుకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నృత్య కళాకారులు సినీ ప్రేమికులు అభిమానులు పాల్గొన్నారు.



## పాయం రాములమ్మకు నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – పాయం రాములమ్మ పార్థివ దేహానికి సందర్శించి డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ముత్తి నేని సుజాత, ముత్తినేని శ్రీనివాసరావు, వేములపల్లి రమేష్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, మండల పరిషత్ కో ఆప్షన్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఎస్కే.ఖదీర్, యువజన నాయకులు మురళీకృష్ణ, యూత్ నాయకులు ఎస్.కె.కాజా, ఎండి.రఫీఖాన్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ ప్రజావాణి

**టిజిఎన్‌పిడిసిఎల్ జిల్లా ఎస్.ఈ బి.భీకమ్‌సింగ్**





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – టిజిఎన్‌పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు, కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలో విద్యుత్ సమస్యలపై “విద్యుత్ ప్రజావాణి” కార్యక్రమం నిర్వహించినట్లు టిజిఎన్‌పిడిసిఎల్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీరు (ఎస్.ఈ) బి.భీకమ్‌సింగ్ తెలిపారు. మండల పరిధిలో సెక్షన్(ఏఈ), ఇ.ఆర్.ఓ. పరిధిలో ఇ.ఆర్.ఓ., సబ్–డివిజన్ పరిధిలో సబ్–డివిజన్ (ఎడిఈ), డివిజన్ పరిధిలో డివిజన్ (డిఈ) కార్యాలయాల్లో ఉదయం 10:00 నుండి 01:00 వరకు, జిల్లా పరిధిలో సర్కిల్ (ఎస్ఈ) సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయంలో మధ్యాహ్నం 03:00 నుండి 05:00 వరకు నిర్వహించారు. ఈ “విద్యుత్ ప్రజావాణి” కార్యక్రమంలో పలు విద్యుత్ సమస్యల పై విద్యుత్ వినియోగదారులు ద్వారా 35 ఫిర్యాదులు స్వీకరించి, 13 ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన ఫిర్యాదులు పరిశీలించి, తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.